న్యాయాధికారికి ఘనంగా వీడ్కోలు



జడ్జ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట న్యాయస్థానంలో ఇంతకాలం పనిచేసి బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్‌జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్‌కు న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జిని న్యాయవాదులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కంటే న్యాయవాద వృత్తి చాలా పవిత్రమైనదన్నారు. ఇక్కడి న్యాయస్థానంలో న్యాయవాదుల ఐక్యతను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే ఐక్యతతో న్యాయవాదులు వాళ్లవాళ్ల వృత్తిని పెంపొందించుకోవాలని వృత్తిల మంచి నైపుణ్య పొందాలన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, మాజీ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ప్రదీప్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, పాల్ సుధాకర్, నళిని కాంత్, సుమన్ చక్రవర్తి, సత్యగౌడ్, బానావత్ సంతోష్, పద్మ, షఫిక్, రహమతుల్లా, ప్రకాశం, సదాశివతోపాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూరు, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆస్నాద గ్రామంలోని 33 కేవీలైన్, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు.

పంచాయతీలే నయం..!



- ఆస్తిపన్ను వసూళ్లలో పల్లెల హవా
- మార్చి నెలాఖరుతో ముగిసిన గడువు
- అట్టడుగు స్థానంలో బెల్లంపల్లి బల్దియా
- గ్రామ పంచాయతీల్లో 90.80 శాతం వసూళ్లు
- మున్సిపాలిటీల్లో 70.34 శాతానికే పరిమితం

మంచిర్యాల, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను వసూళ్లలో గ్రామ పంచాయతీలు ముందంజలో నిలిచాయి. మున్సిపాలిటీలతో పోల్చితే పంచాయతీలు దాదాపుగా లక్ష్యానికి చేరువలో ఉన్నాయి. జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు మరో ఐదు మున్సిపాలిటీలు, 16మండలాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి నెలాఖరు వరకు మున్సిపాలిటీల్లో 70.34శాతం వసూళ్లు నమోదు కాగా గ్రామపంచాయతీల్లో 90.80శాతం వసూళ్లు నమోదయ్యాయి. మున్సిపాలిటీలకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 41కోట్ల 12లక్షల ఆస్తిపన్ను డిమాండ్ ఉండగా, గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ రూ.6,71,28,274 ఉంది.

మున్సిపాలిటీల్లో ఇలా...

మున్సిపాలిటీ	గృహాలు	డిమాండ్	వసూలు	శాతం
మంచిర్యాల	45,372	26.28 కోట్లు	17.01	65.03
చెన్నూరు	72,37	2.85	1.74	61.05
మందమర్రి	13,680	2.29	1.76	76.86
క్యాతన్‌పల్లి	2,159	3.94	3.00	76.14
బెల్లంపల్లి	16,246	4.16	2.34	56.25
లక్షెట్టిపేట	5988	1.06	1.45	86.31

డివిజన్ల వారీగా పన్ను వసూళ్లు...

జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో మొత్తం 16 మండలాల్లో 306 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని గ్రా మ పంచాయతీల్లో మొత్తం డిమాండ్ రూ. 2 కోట్ల 42 లక్షల 59,635 ఉండగా అందులో గడువు ముగిసే నాటికి రూ. 2,22,36,930 వసూలైంది. మరో రూ. 20 లక్ష ల 22,705 వసూలు కావాల్సి ఉంది. అలాగే మంచిర్యాల డివిజన్ పరిధిలో రూ. 3,93,85,910 డిమాండ్ ఉండగా అందులో రూ. 3,58,52,105 వసూలైంది. మరో రూ. 35,33,805 వసూలు కావాల్సి ఉంది.

మండలాల వారీగా ఇలా...

మండలం	డిమాండ్	వసూలు	శాతం
జైపూర్	51,57,484	48,08,339	96
కన్నెపల్లి	10,24,373	9,79,489	96
భీమారం	15,00,355	14,16,728	94
కోటపల్లి	32,48,441	30,47,888	94
లక్షెట్టిపేట	41,17,278	38,61,722	94
భీమిని	10,36,025	9,64,667	93
హాజీపూర్	44,60,623	41,26,420	93
కాసిపేట	75,02,675	69,41,660	93
బెల్లంపల్లి	45,73,661	41,72,933	91
దండేపల్లి	64,82,932	59,12,348	91
నెన్నెల	16,33,790	14,92,036	91
వేమనపల్లి	8,86,435	8,10,745	91
చెన్నూరు	41,83,659	37,62,888	90
మందమర్రి	32,25,033	28,63,680	89
తాండూరు	76,60,370	68,75,400	87
జన్నారం	1,02,35,140	87,93,050	86

(తరువాయి 7లో)

ఇసుక రీచ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందారం ఇసుక రీచ్‌ను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇందారం గోదావరి నది వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. సామాన్యులకు ఇసుకను తక్కువ ధరకు అందుబాటులోకి తేవడానికే ఇసుక రీచ్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరా ల కోసం మన ఇసుక వాహనం అనే యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలన్నారు. సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను ఎంపీడీవో సత్య నారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడీ జగన్ మోహన్‌రె డ్డి, పంచాయతీ కార్యదర్శి కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, ట్రాక్టర్ యాజమానులు పాల్గొన్నారు.



ఇందారం ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



నంబాలలో నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

దండేపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో నూతనంగా నిర్మించే ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండలం నంబాలలో నూతనంగా నిర్మించతలపెట్టి శ్రీసీతా రామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం ఆయన తనయుడు కొక్కిరాల చరణ్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణం వ్యయం రూ 40లక్షలు కాగా గ్రామస్థులు రూ. 10లక్షల విరాళాలు, దేవాదాయ ధర్మదాయ శాఖ నుంచి రూ 30లక్షలతో ఈ నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయాలు నిధులు కేటాయించి నియోజక వర్గంలో దండేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు. దండేపల్లి మండలానికి కొత్త లిఫ్టలను మంజూరు చేశామన్నారు. రైతులకు భరోసా కల్పించేందుకు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, ఆర్‌జీపీ ఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడుత్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్ స్వామి, వైస్ చైర్మన్ బుచ్చన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

బెల్లంపల్లి, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుకునే సమయంలో మార్కులు మంచిగా సాధించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కస్తూర్బాలో చదివి ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. బెల్లంపల్లిలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులు కీర్తిశేషులు పద్మారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కృష్ణారెడ్డి అందించిన 2500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చర్ల మల్లయ్య, సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా పీఎస్ఆర్ వివాహ వార్షికోత్సవం



అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాల క్రైం, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావుల వివాహ వార్షికోత్సవాన్ని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు తూముల నరేశ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దంపతులు మంచిర్యాలకు ఎనలేని సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, నాయకులు మాదంశెట్టి సత్యనారాయణ, ప్రభాకర్, సత్యపాల్ రెడ్డి, తూముల వెంకటేశ్, జలీల్, బద్రి పాల్గొన్నారు.

అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే

- కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



లింగయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌దేనని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్ర ఏర్పా టు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలను పూర్తిగా దెబ్బతీశారన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందన్నారు. కేసీఆర్ ఆలోచన విధానంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే పగుళ్లు తేలిన సంగతి ప్రజలందరికి తెలుసన్నారు. కేసీఆర్ పెద్ద ఎత్తున కమీషన్‌లు దండుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్, బండి సదానందం, గుడ్ల రమేష్, శ్రీనివాస్, సంగి సంతోష్, అర్జున్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

●ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో బైక్‌పై తిరుగుతూ పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాజలింగును పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో డీఈ సుమతి, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్, రాయబారపు కిరణ్, జావేద్‌ఖాన్, ఇసాక్, పాషా పాల్గొన్నారు. అనంతరం 6వ వార్డు ఊరు రామకృష్ణపూర్ అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడు లింగయ్యకు ఆసుపత్రి ఖర్చుల కోసం ఎల్‌వోసీని అందజేస్తానని తెలిపారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



అంబలి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌వు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల భవన నిర్మాణం పనులను, ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు విద్య వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ.ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, యూత్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు సురేష్‌నాయక్, వెంకటేష్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ఏర్పాటు..

పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో కొక్కిరాల రఘుపతిరావు చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం డీ.ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూ షణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, యూత్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతోనే ఉపాధి అవకాశాలు

- కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలకలెక్టరేట్, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి) : నైపుణ్య శిక్షణతోనే ఉపాధి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో టాస్క్ ద్వారా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 30రోజుల పాటు అర్హతగల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యం అందిస్తామన్నారు. శిక్షణ మొదటి విడతలో 40మంది నిరుద్యోగ యువత ఎంపికయ్యారన్నారు. శిక్షణలో సీ, సీప్లస్‌ప్లస్, జావా, పైథాన్, అప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం నైపుణ్యతగల వారికి ఉద్యోగావకాశాలు అందించబడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీవో శ్రీకాంత్‌స్నేహ, స్టేట్ కో ఆర్డినేటర్ నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనశాఖ అధికారి రవికృష్ణ పాల్గొన్నారు.



శిక్షణకు ఎంపికైన వారితో కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని ,వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివ ఆస రావు, హరికృష్ణలతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు, కన్నెపల్లి, మంచిర్యాల, నర్సాపూర్, మందమర్రి, బావురావుపేట ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బార్ కేటాయింపునకు నేడు లక్కీడ్రా

మంచిర్యాల, ఏప్రిల్ 28 (ఆంధ్ర జ్యోతి): జిల్లా కేంద్రంలో కొత్తగా బార్ షాపు నిర్వహణ కోసం ఈనెల 29న లక్కీ డ్రా నిర్వ హిస్తున్నట్లు మంచిర్యాల అబ్కారీశాఖ సీఐ గురువయ్య సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లం పల్లి, మంచిర్యాల పట్టణా లకు ఒక్కో బార్ చొప్పున నోటిఫికేషన్ జారీ చేయగా, బెల్లంపల్లిలో వ్యాపారుల నుంచి స్పందనలేని కారణంగా మంచిర్యాల షాపునకు 15 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు డ్రా నిర్వహిస్తుండగా, దరఖాస్తుదారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

ఎట్టకేలకు మోక్షం..

- బెల్లంపల్లిలో మామిడి కొనుగోలు కేంద్రం ప్రారంభం 7
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

తీరని రైల్వే గేటు ఇబ్బందులు 6

- రెబ్బెన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురుచూపులు
- నిత్యం ఇక్కట్లు పడుతున్న ప్రజలు

కేంద్ర నిధులతోనే జాతీయ రహదారుల నిర్మాణం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

చెన్నూరు, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే జిల్లా కేంద్రానికి నాలుగు వైపులా జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం చెన్నూరు ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే నెంబరు 63 జగ్దల్‌పూర్ టూ నిజా మాబాద్ పనులను పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ రహదారికి నిజా మాబాద్ జిల్లా ఆర్మూరు నుంచి మంచిర్యాల వరకు రూ. 3376 కోట్లతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టిందన్నారు.

మరో వైపు శ్రీరాంపూర్ నుం చి కొమురంభీం జిల్లా వాంకిడి వరకు నేషనల్ హైవే 363 రూ. 2497 కోట్లతో అమెరికా స్థాయి రోడ్లను తలపించేలా కేంద్రం చేపట్టింద న్నారు. మరో వైపు జిల్లా కేంద్రం నుంచి జైపూర్ మీదుగా వరం గల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు రూ. 2606 కోట్లతో ప్రారంభమ య్యా యని తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే మంచిర్యాల నుంచి వరం గల్ వరకు 2 గంటల్లో చేరుకోవచ్చన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పా ర్టీలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి పనులను తామే చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాయని, వీటిని ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మం చిర్యాల జిల్లాకు ఒరిగిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణాధ్యక్షుడు జాడి తిరుపతి, మండల అధ్యక్షుడు రాజశే ఖర్‌గౌడ్, నాయకులు శ్రీపాల్, శివకృష్ణ, వంశీ కృష్ణగౌడ్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవితఖైదు

ఆసిఫాబాద్‌రూరల్/తిర్యాణి, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు, 50 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ సోమవారం తీర్పు ఇచ్చినట్లు తిర్యాణి ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తిర్యాణి మండలం ఉల్లిపిట్ల గ్రామానికి చెందిన బోరకుంట మల్లయ్య(65) వ్యవసాయం చేసుకుంటూ తనకు ఉన్న పాత ఇంట్లో జీవితం కొనసాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమారులు శ్యాంరావు, సోమయ్య, గణపతి, ముగ్గురు కుమార్తెలు ఉండగా తనకు ఉన్న అయిదు ఎకరాల్లో ముగ్గురు కుమారులకు రెండున్నర ఎకరాలు సమానంగా పంచాడు. ఇంకా తన వద్ద రెండున్నర ఎకరాలు ఉంచుకున్నాడు. మిగిలి ఉన్న భూమిని సోమయ్య సాగుచేస్తూ తన నాన్నను పోషిస్తూ మిగిలిన డబ్బులు తన నాన్న అయిన మల్లయ్యకు ఇస్తున్నాడు. చిన్న కుమారుడు గణపతి వృత్తి రీత్యా మహారాష్ట్రలో నివాసం ఉంటున్నాడు. తన తండ్రి పేరు మీద ఇంకా భూమి ఉన్నదని అది తనకే చెందాలని, భూమి ఇవ్వకుంటే నాన్నను చంపేస్తానని తరుచూ తన బంధువులతో చెప్పేవాడు. 2022 ఏప్రిల్ 18న తన తండ్రితో గొడవ పడి ఆస్తి పంచి ఇవ్వలేదని కోపంతో కర్రతో కొట్టి చంపాడు. మృతుడి పెద్ద కొడుకు శ్యాంరావు ఫిర్యాదుతో అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేశారు. పోలీసులు సాక్షులను కోర్టులో హాజరు పర్చగా నేరం చేసినట్లు రుజువు కావడంతో నిందితుడు గణపతికి జీవిత ఖైదు, రూ.50 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పీపీ జగన్మోహన్‌రావు, కోర్టు లైసెనింగ్ ఆఫీసర్ రాంసింగ్, అదనపు ఎస్పీ చిత్రరంజన్, సీఐ బుద్దేస్వామి, ఎస్సై శ్రీకాంత్, కోర్టు సిబ్బంది కానిస్టేబుల్ వినోద్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

జల్సాలకు అలవాటు పడి వృద్ధుడి హత్య



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు

వేమనపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడి, డబ్బు కోసం వేమనపల్లి మండలం కల్మలపేట గ్రామానికి చెందిన బద్ది లచ్చయ్య అనే వృద్ధుడిని అల్లుడే హత్య చేసినట్లు ఏసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. కోటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. వేమనపల్లి మండలంలోని కల్మలపేట గ్రామానికి చెందిన బద్ది లచ్చయ్య ఆదివారం తెల్లవారుజామున హత్యకు గురైనట్లు తెలిపారు. లచ్చయ్య కుమారుడు నారాయణ నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా లచ్చయ్య అల్లుడు మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బొగుట మధు అలియాస్ మహేష్ కర్రతో బాది హత్య చేసినట్లు గుర్తించామన్నారు. హత్య చేసిన అనంతరం 33,660 నగదు, సెల్‌ఫోన్‌తో పరారయ్యాడన్నారు. నిందితుడిని సోమవారం మంచిర్యాలలోని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడు జల్సాలకు అలవాటు పడి డబ్బు కోసం తన మామ లచ్చయ్యను హత్య చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ సుధాకర్, ఎస్‌ఐ శ్యామ్‌పటేల్, ఎస్‌ఐ రాజేందర్‌లను ఏసీపీ అభినందించారు. సమావేశంలో సీఐ సుధాకర్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అడవిపంది దాడిలో ముగ్గురికి గాయాలు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌటడూడ గ్రామంలో అడవిపంది దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. అడవిపంది గ్రామంలోకి వచ్చి ఇంటి ముందు కూర్చున్న రవి, ప్రేమలత, రాజుబాయిలపై అడవిపంది దాడి చేసింది. దాడిలో రవికి నడుముకు, ప్రమలతకు కాళ్లకు, రాజుబాయికి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆటోలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం తీవ్రగాయలైన రాజుబాయి, ప్రేమలతలను మంచిర్యాలకు తరలించారు.

పలువురిపై కేసు నమోదు

రెబ్బెన, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గోలేటికి వెళ్లే దారిలో ఈ నెల 25వ తేదీన ఏఐటీయూసీ నాయకుడు బోగే ఉపేందర్, మరి కొంతమంది ఎలాంటి అనుమతి లేకుండా రాస్తారోకో చేసినందుకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 30 పోలీసు యాక్టు అమల్లో ఉందని, రాస్తారోకోలు, ధర్నాలు, ర్యాలీలు పోలీసుల అనుమతి లేకుండా చేపట్టవద్దని వివరించారు.

తీరని రైల్వే గేటు ఇబ్బందులు

● రెబ్బెన పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురుచూపులు ● నిత్యం ఇక్కట్లు పడుతున్న ప్రజలు



మూసి ఉన్న రైల్వే గేటు, వేచి ఉన్న వాహనదారులు

రెబ్బెన, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న రైల్వేలెవల్‌క్రాసింగ్ వద్ద ఉన్న రైల్వేగేట్ ట్రాక్‌కు అవతలి వైపు గ్రామాల ప్రజల కష్టాలు తీరటం లేదు. ఏళ్లు గడుస్తున్నా ఈ సమస్యపై అధికారులు, నాయకులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదు. రైల్వే గేటు స్థానంలో పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఈ ప్రాంతంలోని 12 గ్రామ పంచాయతీల ప్రజలు నిరీక్షిస్తున్నారు. అయినా ఇంత వరకు మోక్షం కలగటం లేదు. రైళ్ల రాకపోకల సమయంలో మూసి ఉన్న గేటు వద్ద వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నారు. అయినప్పటికీ పాలకులు, రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదు.

రైల్వే శాఖ వివిధ సంస్కరణ చర్యల్లో భాగంగా లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఉన్నగేట్లు తొలగిస్తూ అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణాలను చేపడుతోంది. అయితే రద్దీ అధికంగా ఉన్న రెబ్బెనలో పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇంత వరకు ఎలాంటి పురోగతిలేని పరిస్థితి నెలకొంది. ఈ గేటు సమస్యతో ట్రాక్ అవతలి ఉన్న గ్రామాలు నంబాల, రాజరాం, నారాయణపూర్, కిష్టాపూర్, జక్కులపల్లి, కొమురవెల్లి, ధర్మారం, గంగాపూర్, లక్ష్మీపూర్, పాశిగాం, తుంగెడ, మద్దాయిగూడ పంచాయతీల పరిధిలో సుమారు 20 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రాక పోకలు సాగిస్తుంటారు. దారి మధ్యలో రైల్వేగేటు వారి పాలిట శాపంగా మారుతోంది. కొంతకాలంగా రైల్వే రద్దీ కారణంగా ఒక్కోసారి మూడు, నాలుగు రైళ్లు వెళ్లే వరకు గేటు కూడా తెరుచుకోవటం లేదు. దీంతో ప్రయాణికులు సుమారు 45 నిమిషాల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేతన్ గూడ, రెబ్బెన, తక్కళ్లపల్లి ప్రాంతాల్లో రైల్వే లెవల్ క్రాసింగ్‌లు ఉన్నాయి.

లేతన్‌గూడ గేట్ వద్ద ఇప్పటికే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించి రైల్వే గేటును తొలగించారు. తక్కళ్లపల్లి అండర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. రెబ్బెనలో అండర్ బ్రిడ్జి బదులు ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని అధికారులు కూడా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైల్వే రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మించాలని భావించి రాష్ట్రప్రభుత్వం ముందుకు రాలేదు. అయితే రైల్వే శాఖ తన సొంత నిధులతో నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకొని సర్వేలు కూడా చేయించింది. ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించేట్టు తగినచర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోవాలి..



ఆర్ శంకర్, గంగాపూర్

రెబ్బెన రైల్వేగేటు వద్ద అధికారులు వెంటనే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదు. రైల్వే గేటు పడిందంటే చాలా సేపు నిరీక్షించాల్సి వస్తోంది. దేశవ్యాప్తంగా రైల్వే శాఖ వివిధ సంస్కరణలు చేపడుతున్నప్పటికీ రెబ్బెన రైల్వేగేటు పరిస్థితి మారటం లేదు. అభివృద్ధి పను లు వెంటనే ప్రారంభించి సమస్యను తీరిస్తే బాగుంటుంది.

ఫ్లై ఓవర్ నిర్మించాలి



గజ్జల సత్యనారాయణ, నంబాల

రెబ్బెనలోని రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి. మూడు, నాలుగు రైళ్లు వెళ్లేంత వరకు గేటు ఎత్తని పరిస్థితి ఉంటుంది. దీంతో ఈ మార్గం గుండా వెళ్లాలంటే నిత్యం ఈ సమస్య ఉంటుంది. అధికారులు, నాయకులు వెంటనే స్పందించి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. అత్యవసర పరిస్థితులు వస్తే దేవుడిపై భారం వేయాల్సిన పరిస్థితి ఉంది. ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలి.

సమస్యను పరిష్కరించాలి..



డి సుధాకర్, తుంగెడ

రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం 12 గ్రామపంచాయతీల ప్రజలు నిరీక్షిస్తున్నారు. నిత్యం గేటు వేస్తుండటంతో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. గతంలో అధికారులకు వినతిపత్రాలు కూడా సమర్పించాము. ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో దేవుడిపై భారం వేయాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించి తగిన చర్యలు తీసుకోవాలి.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గందరగోళం

- లంబడితండా డీలో అధికారులను అడ్డుకొని నిరసన

కాసిపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గందరగోళం నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కమిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే ఇళ్లను కేటాయించారనే ఆరోపణల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. సోమవారం లంబడితండ (ధర్మరావుపేట)లో ఎంపీవో సష్టర్ అలీ, పంచాయతీ కార్యదర్శి పర్యటించి సర్వే నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక మహిళలు అధికారులను అడ్డుకొని నిరసన తెలిపారు. పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాటాలు వేసి పంచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు దళారులు ఇళ్లలోకి వచ్చి ఇందిరమ్మ ఇళ్లు కావాలంటే లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను ప్రకటిస్తే దళారులు డబ్బులు రాబట్టేందుకు పేదోళ్లను పీడిస్తున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని లేదంటే మండల కేంద్రంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న రాములు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 20న చేపట్టే సార్వత్రిక సమ్మెను అంతా కలిసి విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. నాలుగు బార్ కోడ్ విధానాలను వెంటనే రద్దు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, నాయకులు గౌస్, సంజీవ్, రాజు, సమ్మయ్య, మురళి, నగేష్ పాల్గొన్నారు.

● కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె మే 20న నిర్వహిస్తున్నట్టు, ఇందుకు అంతా పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చాంద్ పాషా, కార్మిక సంఘాల నాయకులు సత్యనారాయణ, సుధాకర్‌కృష్ణమాచారి, తిరుపతి, పోచన్న, బీంరావు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌కు అనుమతులు ఇవ్వండి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): తిర్యాణి మండలం గోవెన గ్రామపంచాయతీ పరిధిలోని నాయకపుగూడ గ్రామానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని నాయకపుగూడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. తమ గ్రామానికి విద్యుత్ లైన్ ఏర్పాటుకు అటవీ శాఖాధికారులు అనుమతులు ఇవ్వాలని సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎఫ్‌వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 60 ఏళ్లుగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అనేకసార్లు కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యేలకు తమ గోడు విన్నవించినా సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అటవీ శాఖాధికారులు అనుమతులు ఇవ్వాలని కోరారు. అనతరం డీఎఫ్‌వో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఎల్లయ్య, భీమయ్య, రాజం, షైసవ్వ, లస్మవ్వ, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి

నెన్నెల, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తగూడంలో సోమవారం ట్రాక్టర్ బోల్తా పడటంతో డ్రైవర్ దుర్గం బాలస్వామి (26) మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. వ్యవసాయ పనులు చేసేందుకు కొత్తగూడెం నుంచి మండల కేంద్రానికి ట్రాక్టర్‌పై వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు దిగి బోల్తా పడింది. బాలస్వామి ట్రాక్టర్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాలస్వామిని 108లో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మే డే పోస్టర్లు విడుదల

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో సోమవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మే డే పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుపతి, జె.తిరుపతి, బాబా, వీరన్న, రవీందర్, అఖిల్, సమీర్, రమేష్, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శప్రాయం

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బూర్గుడ గ్రామానికి చెందిన వృద్ధ క్రీడాకారులు, వైరగాడే శకుంతల, వైరగాడే ఆనందరావు దంపతులు యువతకు ఆదర్శప్రాయమని అదనపు ఎస్పీ ఆర్ ప్రభాకర్ అన్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో నిర్వహించిన నేషల్ మాస్టర్ గేమ్స్‌లో వైరగాడే శకుంతల 50 ప్లస్ వయస్సు గ్రూపులో మహిళా విభాగంలో 10 కిలోమీటర్ల రన్నింగ్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానం, వైరగాడే ఆనంద్‌రావు 55 ప్లస్ వయస్సు గ్రూపు పురుషుల విభాగంలో రేస్ వాక్‌లో జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారిని సోమవారం అదనపు ఎస్పీ సన్మానించారు.

బహుమతులు అందజేత

రెబ్బెన, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి సీహెచ్‌పీలో 139వ మేడే కార్మిక దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో మహిళకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు సోమవారం బహుమతులు అందజేశారు. బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, డీవైఎస్‌సీ కోటయ్య బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, ఆర్గనైజింగ్ సెక్రటరి జూపాక రాజేష్, నాయకులు ఓదెలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం అందించండి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ పరిధిలో అనుమానిత వస్తువులు, వ్యక్తులుంటే వెంటనే ఆర్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించాలని ఆర్‌పీఎఫ్ సీఐ రమణ కుమార్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు పిలుపునిచ్చారు.. సోమవారం ఎస్ఆర్‌పీ 3, 3ఏ గనిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదులు 28 మంది పర్యాటకులను చంపడం దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గరిగె స్వామి, పేరం రమేష్, గోపాల్ రెడ్డి, మనోజ్, వీరమల్లు, నర్సింహారెడ్డి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి రిటైర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రిటైర్డు కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ డిమాండ్ చేశారు. మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. రిటైర్డు కార్మికులను పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు తమను చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన చెందారు. ఇతర సంస్థల్లో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇచ్చిందని, కానీ సింగరేణి కార్మికులకు ఇచ్చిన క్వార్టర్లను రిటైర్ అయిన వెంటనే క్వార్టర్లను ఖాళీ చేయిస్తున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యమే రిటైర్డు కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిటైర్డు కార్మికులకు ఇవ్వాలని, పింఛన్ పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజన్న, రాజు, కొమురన్న, శంకర్, ఖలీల్, రవి, బీరయ్య, తులసిరాం, కొమురయ్య, రాజనర్సు, శంకర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు చర్యలు

- సింగరేణి సీఎండీ ఎన్ బలరాం


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ బలరాం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు సీఎండీ ఎన్. బలరాం పేర్కొన్నారు. సోమవారం ఆయన "నీటి బిందువు... జల సింధువు" పేరుతో చేపడుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడికతీత చేపట్టాలని అన్ని ఏరియాల జీఎంలు, సివిల్, పర్యావరణ విభాగాల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో పది, కొత్తగూడెంలో 8, భూపాలపల్లి, రామగుండం-1, రామగుండం-2, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, ఎస్‌టీపీపీ ఏరియాకు ఐదు చొప్పున, రామగుండం-3 ఏరియాలో నాలుగు మినీ చెరువులు నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. మినీ చెరువుల ఒకటి రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించే చెరువుల్లో పుష్కలంగా నీరు చేరేలా చూడాలన్నారు. చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) వెంకటేశ్వర్లు, సింగరేణి అటవీ విభాగం సలహాదారు మోహన్ పరిగిన్, పర్యావరణ విభాగం జీఎం సైదులు, అన్ని ఏరియాలకు చెందిన జీఎంలు, పర్యావరణ, అటవీ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన వైద్య సేవలు



చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌రాజ్‌కు స్వాగతం పలుకుతున్న వైద్యసిబ్బంది

మందమర్రిటౌన్/శ్రీరాంపూర్/జైపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): బొగ్గుగనుల్లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబసభ్యుల ఆరోగ్యానికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కేకే 1, శ్రీరాంపూర్, ఎస్టీపీపీలోని డిస్పెన్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. మందమర్రిలో ఆయా యూనియన్‌ల నాయకులు కిరణ్ రాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఏజీఎం(ఫైనాన్స్) బీభత్స, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, రాజశేఖర్, ఆయా ఏరియాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): సింగరేణిలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 23వేల రూపాయలుగా నిర్ణయించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ కోరారు. ఈ మేరకు వారు హైదరాబాద్‌లోని కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌తో పాటు సహాయ లేబర్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణిలోని వివిధ విభాగాల్లో సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. పదేళ్లుగా వారి వేతనాలు పెంచలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్‌ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు క్రిష్టోఫర్, కార్యవర్గ సభ్యుడు దొడ్డిపట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


జనక్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



బస్ షెల్టర్ ప్రారంభం

జైపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పవర్ ప్లాంట్ మెయిన్‌గేట్ సమీపంలో సింగరేణి సంస్థ నిర్మించిన బస్ షెల్టర్‌ను సోమవారం ఎస్టీపీపీ జీఎం (ఈఅండ్ఎం) శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కార్మిక సంఘం నాయకులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో యాజమాన్యం స్పందించి బస్ షెల్టర్ నిర్మించిందన్నారు. కార్మికులకు మంచినీటి సౌకర్యం కోసం పవర్ మేక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, ప్రసాద్, మదన్ మోహన్, శ్రీనివాస్, అఖిల్‌కపూర్, వేణుగోపాల్‌రావు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ఖాళీలు భర్తీ చేయండి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆస్పత్రుల్లో ఖాళీలు భర్తీచేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే-8 డిస్పెన్సరీని సందర్శించేందుకు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం యూనియన్ ఉపప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య మాట్లాడుతూ.. సింగరేణి ఏరియా ఆస్పత్రులు, డిస్పెన్సరీలలో వైద్యులు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్‌రే టెక్నీషియన్, తదితర వైద్య సిబ్బంది కొరత ఉందన్నారు. ఆయా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. అనంతరం సీఎంవోను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి విజయలక్ష్మీ, మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్, నాయకులు రమణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి భూ భారతి

దండేపల్లి, తహసీల్దార్ సంధ్యారాణి



ఆంధ్రజ్యోతి: భూ భారతి చట్టం ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది.?

తహసీల్దార్ : గతంలో ధరణి తప్పులను సరిదిద్దుకునేందుకు ఆర్డీవోకు అప్పీల్ చేసుకుంటే, భూభారతి ద్వారా రైతులకు వెసులుబాటు కలు గుతుంది.

ఆంధ్రజ్యోతి: రైతుల్లో నెలకొన్న అపోహలు తొలగుతాయా.?

తహసీల్దార్ : భూ సమస్యలు ఏ స్థాయిలో ఉన్న సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదు. వారసత్వం ద్వారా కుటుంబీకులకు భూమిపై హక్కులను కల్పించేందుకు 30 రోజుల్లో విచారణ చేసి అమలు చేస్తాం. ఒకవేళ చేయక పోయినా ఆటోమేటిక్‌గా సంబంధిత కుటుంబాలకు అర్హత కలిగేలా భూ భారతి ద్వారా సమస్య పరిష్కారమవుతుంది.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: భూధార్ ద్వారా కలిగే ప్రయోజనం ఏంటి.?

తహసీల్దార్ : భూధార్ ద్వారా ఒక్కో సబ్ డివిజన్‌కు ఒక్కో యూనిక్ కోడ్ ఇస్తారు. దీనికి ఆధార్‌లాగా నెంబర్ ఇస్తారు. తద్వారా రైతుల భూ సమస్యలు గుర్తించి పరిష్కారం మార్గం సులభతరమువుతుంది.

ఆంధ్రజ్యోతి: భూ వివాదాల్లో రైతులకు ఏస్థాయిలో పరిష్కారం మార్గం లభించనుంది..?

తహసీల్దార్ : మేజర్‌గా 85శాతం భూ సమస్య ఉంటే ఆర్డీవో, తహసీల్దార్ ద్వారా పరిష్కరిస్తాం. గతంలో సీసీఎల్, కలెక్టర్ ద్వారా పరిష్కరించడబడేవి. కోర్టుకు సంబంధించిన ఇనామ్ భూములు, సీలింగ్, అసైన్డ్ తదితరభూ సమస్యలు ఆర్డీవో స్థాయిలో పరిష్కరించబడుతుండేవి. పహాణిలు, రిజిస్టర్ కాని భూముల సమస్యలన్నంటిని ఆర్డీవో స్థాయిలోనే పరిష్కార మార్గం లభించనుంది.

-దండేపల్లి, (ఆంధ్రజ్యోతి)

ఎట్టకేలకు మోక్షం..

బెల్లంపల్లిలో మామిడి కొనుగోలు కేంద్రం ప్రారంభం

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

బెల్లంపల్లి, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): మామిడి రైతుల కష్టాలు తీరినట్లే. కష్టపడి పండించిన పంటను ఇక ఎక్కడికో వెళ్లి అమ్ముకోవాల్సిన పరిస్థితులు దూరమైనట్లే. ఎన్నో ఏళ్లుగా మామిడి రైతులు పంట దిగుబడి వచ్చిన సమయంలో మహారాష్ట్ర, నాగపూర్‌కు వెళ్లి మామిడిని విక్రయించేవారు. దీంతో రైతులకు దూరభారంతో పాటు రవాణ ఖర్చులు తడిసిమోపెడయ్యేవి. గత ప్రభుత్వ హయాంలో బెల్లంపల్లిలో 2015లో రూ.కోటి 26 లక్షలతో మార్కెట్ యార్డులో మామిడి కొనుగోలు కేంద్రం కోసం పదివేల టన్నుల సామర్థ్యం గల రెండు షెడ్లను నిర్మించారు. ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ మార్కెట్ షెడ్డుకు ఇన్నేళ్లకు మోక్షం కలిగింది. మామిడి కొనుగోలు కేంద్రం స్థానిక ఎమ్మెల్యే వినోద్ సోమవారం ప్రారంభించడంతో జిల్లా రైతులకు మేలు జరుగనుంది.



మామిడి రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

జిల్లాలో 14వేల ఎకరాల్లో మామిడిసాగు..

జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూర్ మంచిర్యాల నియోజక వర్గంలో ఆరువేల మంది రైతులు 14వేల ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. ప్రతి ఏటా పంట చేతికి వచ్చిన సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తూ దళారుల చేతుల్లో మోసపోయే వారు. స్థానికంగా మార్కెట్ యార్డు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి విక్రయించాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. వాహనాలకు రవాణా ఖర్చులు, నాగపూర్‌కు వెళ్లిన సమయంలో రైతులపై ఆర్థికభారం పడేది. అలాగే రైతులు మామిడి విక్రయించాలన్నా మరాఠీ, హిందీ భాష రాకపోవడంతో దళారుల చేతిలో ఎప్పుడూ మోస పోయేవారు. ప్రస్తుతం బెల్లంపల్లి మార్కెట్ యార్డు ప్రారంభం కావడం.. ఎన్నో ఏళ్ల నుంచి వేచి చూస్తున్న రైతుల కళ నెరవేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

మామిడి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన మామిడి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం మార్కెట్ యార్డులో మామిడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న మామిడి మార్కెట్ యార్డును ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మామిడి మార్కెట్ యార్డును ప్రారంభించామన్నారు. ఇక్కడి కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మిన వెంటనే వారి ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుకూరి రాంచందర్, ముచ్చర్ల మల్లయ్య, బండి ప్రభాకర్, మునిమంద రమేశ్, హరీశ్ గౌడ్, హార్టికల్చర్ మార్కెటింగ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి మార్కెట్ యార్డులో మామిడి కాయలను డబ్బాలో నింపుతున్న కూలీలు

మా కష్టాలు తీరాయి...: కోట రాజన్న రైతు నెన్నెల



నాకు నెన్నెల మండలంలో మూడు ఎకరాల మామిడి తోట ఉంది. ప్రతి ఏటా మామిడికాయలను నాగ్‌పూర్‌కు తీసుకెళ్లి విక్రయించేది. అక్కడ వారు చెప్పిన ధరకే అమ్ముకునేవాళ్లం. అంతేగాకుండా దూర ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే రవాణా ఖర్చులు సైతం మీదపడేవి. స్థానికంగా మామిడికొనుగోలు చేస్తుండడంతో మా కష్టాలు తీరాయి.

రైతులకు మేలు జరుగుతుంది..: సతీష్, రైతు నెన్నెల



బెల్లంపల్లిలో మామిడికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పంట దిగుబడి వచ్చిన సమయంలో ఇబ్బందులు ఎదుర్కొని పంటను అమ్ముకున్నాం. స్థానికంగా మామిడి కొనుగోళ్లు లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి దళారుల చేతుల్లో నష్టపోయాం. మార్కెట్ యార్డులో కొనుగోళ్లు చేయడంతో రైతులకు మేలు జరుగుతుంది. మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజీ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

పంచాయతీలే నయం...!

(5వ పేజీ తరువాయి)

చివరి స్థానంలో బెల్లంపల్లి...

ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆస్తిపన్ను వసూళ్లలో చివరి స్థానంలో సరిపెట్టుకుంది. ఆస్తి పన్ను వసూళ్లపై సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా డిమాండ్ మేరకు పన్ను వసూలు కాలేదని తెలుస్తోంది. పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీ పన్ను వసూళ్లలో రెండో స్థానంలో నిలవడం గమనార్హం. గతంలో ప్రతి సంవత్సరం మార్చి మాసానికి రెండు నెలల ముందుగానే మున్సిపాలిటీల నుంచి ప్రజలకు ఆస్తిపన్ను డిమాండ్ నోటీసులు జారీ అయ్యేవి. వాహనాల ద్వారా పన్ను వసూళ్లకు వసూళ్లకు విస్తృత ప్రచారం చేసేవారు. ప్రస్తుతం ఎక్కడ కూడా నోటీసులు జారీకాకపోగా, ప్రచారం నిర్వహించిన దాఖలాలు లేవు. దీంతో ఆస్తిపన్ను వసూళ్లలో మున్సిపాలిటీ వెనుకబడినట్లు ప్రచారం జరుగుతోంది. మున్సిపల్ సిబ్బంది రశీదు పుస్తకాలు ఇంటింటికి తిరుగుతూ బిల్లులు చెల్లించాలని కోరుతుండగా, ఏ ఇంటికి ఎంత పన్ను వేశారో యజమానులకు తెలియకపోవడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం ఓ వైపు ఆస్తిపన్ను చెల్లించాలని చెబుతున్నా మున్సిపాలిటీలు డిమాండ్ నోటీసులు జారీ చేయకపోవడంతో ఈ సంవత్సరం వసూళ్ల లక్ష్యం నెరవేర లేదు. మొండి బకాయిదారులకు మాత్రం మున్సిపాలిటీలు రెడ్ నోటీసులు జారీ చేసి, కఠినంగా వ్యవహరించడంతో వసూళ్లు పెరిగాయి.

పట్టణాధ్యక్షుడిని మార్చండి

ఎమ్మెల్యేకు విన్నవించుకున్న కాంగ్రెస్ నాయకులు



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిని మార్చాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు కాంగ్రెస్ మరోవర్గం నాయకులు విన్నవించుకున్నారు. దీంతో కాంగ్రెస్‌లో మరోసారి వర్గపోరు బయటపడింది. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మెలిసి సమావేశాలు నిర్వహించడం లేదని కొందరి నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నాడని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడు. కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంతో ముందుకు వెళ్తున్నాడని పేర్కొన్నారు. వెంటనే పట్టణ అధ్యక్షుడిని మార్చాలని సూచించారు. ఈ విషయంపై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అంత వరకు సమన్వయం పాటించాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలుస్తుంది.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నస్పూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వ స్థలంలో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య, జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, నాయకులు పాల్గొన్నారు.


వేతనాలు చెల్లించాలని..

నస్పూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలో అనంత సొల్యూషన్ విద్యాంజలి 2.0 ద్వారా పని చేసే వర్కర్లకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సొల్యూషన్ విద్యాంజలి సంస్థ తమకు తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెలించడం లేదని కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు, గిరిజన డీటీడీవోలకు వినతి పత్రాలను అందించినట్లు సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గంట నరేష్, జిల్లా కమిటి సభ్యులు స్వరూప, శ్యామల, కమల, రాజేశ్వరి పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

బెల్లంపల్లి, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గలబుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించారు. ప్రతి సోమవారం ఉదయం 8గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. పాల్గొనే వారు ముందుగా సమాచారం అందించాలని సూచించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

వేమనపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నీల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పుడు విద్యబోధించిన గురువులు రాజ్‌కుమార్, బాపురావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనివాస్, గీతలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మోడ్రన్ దోబీఘాట్ పనులను వెంటనే చేపట్టాలి

గర్మిళ్ల, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణంలో మోడ్రన్ దోబీఘాట్ పనులను వెంటనే చేపట్టాలని టీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో నిలిచిపోయిన మెకానిజం లాండ్రీ యూనిట్ పనులను పరిశీలించారు. వెంటనే మోడ్రన్ దోబీఘాట్‌ల పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి రాములు, శ్రీనివాస్, పోచన్న, రాంచందర్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

దండేపల్లి,ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): మండుటెండల్లో ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ప్రతియేట చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని దండేపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాధంశెట్టి మల్లికార్జున్ అన్నారు. మ్యాదరిపేట బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండు జనార్ధన్, కోశాధికారి నరేందర్, సభ్యులు అన్నం సత్యనారాయణ, జాబు సుగుణాకర్, నర్సింగ్, లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

కాసిపేట,ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): సోనాపూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం పశుసంవర్ధకశాఖ పశువైద్య శిబిరం నిర్వహించారు. 389 పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సరిత, సంతోష్, రవీందర్, శ్యామ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత

తాండూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత అని ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తగుడిసెలు కాలనీలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన సరైన పత్రాలు లేని 30 ద్విచక్రవాహనాలు, 5 ఆటోలు, 3 ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, యువత చట్ట వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడవద్దని సూచించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు వస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహం, బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులు రవీందర్, అభినయలు ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శాలువాలతో సన్మానించి మెమోంటోలు అందజేశారు. మున్ముందు ఇలాగే మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, వసతి గృహ సంక్షేమాధికారులు సుధా లక్ష్మీ, మోసిన్, అధికారులు పురుషోత్తం నాయక్, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని వినతి

లక్సెట్టిపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుధాకర్‌కు సంఘ సభ్యులు వినతిపత్రం అందజేసారు. అంబేత్కర్ చౌక్ నుండి బీట్ బజార్ వరకు వ్యాపార సముదాయాల ముందు లారీలను ఆపడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు తొగరి రాజు, ప్రధానకార్యదర్శి అల్లంపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షుడు బైరం లింగన్న, మాజీ మండల ప్రధానకార్యదర్శి శిల్పతి, నరేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలి

●హ్యాండ్‌బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ .. ●మందమర్రిలో సీనియర్ మహిళా హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం



టీషర్టులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మందమర్రి టౌన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సీనియర్ మహిళా హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారిణిలు వారి వారి జట్టట విజయానికి కృషి చేయాలని కోరారు. గెలుపు ఓటములను ఒకే విధంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని అన్నారు. ఈ పోటీలకు 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొడం గొప్ప విషయమన్నారు. మూడు రోజుల పాటు జరిగే క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడలకు సింగరేణి యాజమాన్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం మొదటి మ్యాచ్ నిజామాబాద్ నల్గొండ జట్టు తలపడ్డాయి. పోటీలను జాతీయ స్థాయి రెఫరీలు సునర్కర్ అరవింద్, రాజలింగు, విజయ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. హ్యాండ్‌బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, నల్గొండ జిల్లా సెక్రెటరీ పుల్లయ్య, లక్ష్మణ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం

తహసీల్దార్

జన్నారం, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు పెట్టుకున్న అర్జిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలతో పాటు సామాన్యులు పెట్టుకున్న ప్రతి అర్జిని క్లుప్తంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎస్ఐ రాజవర్ధన్, ఏవో సంగీత, ఏపీఎం బుచ్చన్న పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల పరిశీలన

జన్నారం, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలమడుగు గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఎంపికైన 41 మందిని ఎంపిడీవో ఉమర్ షరీఫ్ పరిశీలించారు. వారి ఆధార్‌తోపాటు స్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఎంపిక జరిగిన తరువాత గృహ నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

మేడే పోస్టర్ల విడుదల

వేమనపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏఐటీయూసీ నాయకులు 139వ మే డే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ కేంద్రం 44 చట్టాలను యదావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్నారు. అలాగే ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంను, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం, ఏఐటీయూసీ నాయకులు బాపు, పురుషోత్తం పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజుకుమార్

రామకృష్ణాపూర్, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యసేవలందించేందుకు వైద్యులు ఎళ్లప్పుడు అందుబాటులో ఉండాలని ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. సోమవారం రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా సంస్థ వైద్య సేవలను అందించనుందని వైద్యం విషయంలో ఆసుపత్రి సిబ్బంది నుంచి వైద్యుల వరకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం వైద్యులు సీఎంవోను సత్కరించారు.ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ యూనియన్ల నాయకులు సీఎంవోను సన్మానించారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (1033/77) నూతన కమిటీని సోమవారం శ్రీరాంపూర్‌లో ఎన్నుకున్నారు. నస్పూర్‌లోని ఎస్‌సీ, ఎస్‌టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు హాజరయ్యారు. వారి సమక్షంలో శ్రీరాంపూర్ అధ్యక్షుడిగా జల్లి సతీష్, గౌరవ అధ్యక్షులుగా తోకల సురేష్ యాదవ్, జాగిరి రాజేష్, చిలుమల విలాస్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కుమారస్వామి, లక్ష్మణ్, తిరుపతి, ఉపాధ్యక్షులుగా సాయికుమార్, సతీష్, చిరంజీవి, ప్రధాన కార్యదరుల్శుగా లింగమూర్తి, కుమార్, తలారి సమ్మయ్య, సతీష్, సదానందం, సుధాకర్, ముఖ్య సలహాదారుగా తలారి రాజు, కార్యదర్శులుగా రాజశేఖర్, పాషా, వినోద్, కోశాధికారిగా రమేష్ నియమితులయ్యారు. తమ సంఘం పేరును వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారికి, తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజనర్సు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

గర్మిళ్ల, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల లయన్స్ క్లబ్ 2025-26 నూతన కార్యవర్గాన్ని సోమవారం మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా కారుకూరి చంద్రమౌళి, కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా రామస్వామి, రీజన్ చైర్‌పర్సన్‌గా కొత్త సురేందర్, క్లబ్ సర్వీసు చైర్‌పర్సన్‌గా సుగుణాకర్‌రెడ్డిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, ఏప్రిల్28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం పార్టీ శ్రేణులదేనని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 900 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్‌ఫండ్‌ను ప్రజలకు అందించడమేకాకుండా అనేక సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దనున్నట్లు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం టీపీసీసీ పరిశీలకులు జంగ రాఘవరెడ్డి, రాంభూపాల్, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నస్పూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : నాయిని కన్నయ్య మృతి కి కారకులైనా వారిని కఠినంగా శిక్షించాలని, తద్వారా మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. జాతీయ రహదారి కమాన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.. కలెక్టరేట్ ఎదుట ఆందోళన దిగి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, కారకులపై చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు రాజన్న, పున్నం, మల్లీశ్వరి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రవి, సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



ఆదివాసీల ధర్నా

బెజ్జూరు, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను అనర్హులకు కేటాయించారంటూ మండలంలోని నలుగుపల్లి గ్రామ పంచాయతీ ఎదుట ఆదివాసీ మహిళలు సోమవారం ధర్నా చేపట్టారు. ఇందిరమ్మ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనర్హులకు ఇళ్ల కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని పేర్కొన్నారు. కార్యదర్శి ధర్మయ్య మహిళలతో మాట్లాడిన వినిపించుకోలేదు. మధ్యాహ్నం వరకు ధర్నా చేసి అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

భూ భారతిపై అవగాహన కలిగి ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, వేదికపై ఎమ్మెల్సీ దండె విఠల్, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

దహెగాం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. దహెగాం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రారంభించిందన్నారు. ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలుందన్నారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని, రికార్డుల్లో తప్పులు ఉంటే సరిచేసేందుకు అవకాశం ఉందని, ముఖ్యంగా భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకమని వివరించారు. తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే ఆర్డీవో అధికారి, సబ్ కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని, అక్కకా న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు.

ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు ద్వారా గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 18 రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని వివరించారు. పార్ట్-బిలో పెండింగ్‌లో లేని భూమికి పరిష్కారం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం దిశగా భూ భారతి చట్టంను రాష్ట్ర రూపొందించిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, వ్యవసాయ సంచాలకులు మనోహర్, తహసీల్దార్ కవిత, వ్యవసాయాధికారులు, రెవెన్యూ సిబ్బంది, మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, మాజీ జడ్పీటీసీ శ్రీరామరావు, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు పలు సమస్యల కోసం ప్రజలు అర్జీలు సమర్పించారు. మున్నూరు కాపు సంఘం భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ ఆ సంఘం నాయకుడు శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ను కలెక్టర్, ఎమ్మెల్సీలు ప్రారంభించారు. నిర్వహకుడు సిద్ధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- వానాకాలం నుంచి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు



పంటల బీమా పునరుద్ధరణకు కసరత్తు

వాంకిడి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం తాజాగా పంటల బీమా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సందర్భంగా పంట బీమా అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని నెరవేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటల బీమా కోసం ప్రతిపా దనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో రైతులు సంతో షిస్తు న్నారు. వ్యవసాయం పూర్తిగా ప్రకృతి మీదే ఆధారపడి ఉండటంతో బీమా తప్పనిసరిగా భావిస్తున్నారు. సాంకేతిక ఆధారంగా పంటల దిగుబడి అంచనాల రూపకల్పన, నష్టం జరిగే ప్రాంతాల వర్గీకరణ తయారీకి అధికారులు సిద్ధమయ్యారు. సాధారణంగా వానాకాలంలో సాగుచేసే పంటలకు బీమా ఉం టుంది. కానీ ప్రస్తుతం వానాకాలం, యాసంగిలో సాగుచేసే అన్నిరకాల ప్రధాన పంట లకు బీమా వర్తించేలా ప్రణాళిక రచిస్తు న్నారు. పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకం అమలుతో 2018 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమాను నిలిపివేసింది. దీంతో ఆరేళ్లుగా రైతులు పలురకాలుగా నష్టపో యారు. ఏటా ఏదో ఒక విధంగా రైతులకు నష్టం జరుగుతూనే ఉంది.

● ప్రకృతి విపత్తుల ప్రభావం...

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఏటా వానాకాలం, యాసంగి సీజన్‌లో 4.46 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో వానాకాలంలో 4.45 లక్షల ఎకరాలు, యాసంగిలో 41వేల ఎకరాలు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. అటు వానాకాలం, ఇటు యాసంగిలో ఏదో ఒక కారణంతో పంటల దిగుబడి తగ్గుతూనే ఉంది. కొన్ని రకాల పంటలకు కనీసం పెట్టుబడి కూడా చేతికందడంలేదు. జిల్లాలో నీటి వనరుల శాతం తక్కువే. దీనికి తోడు ప్రకృతి విపత్తులు రైతులపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఫసల్ బీమా అమలు జిల్లా రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చనుంది. బీమా ప్రీమియం చెల్లింపులోనూ రైతుకు భారాన్ని తగ్గించేలా చూస్తున్నారు 1.5 నుంచి రెండు శాతం వరకు ప్రీమియం చెల్లిస్తే మిగితా శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

● అమలైతే ఎంతో ఊరట...

అతి, అనావృష్టితో పంటలు దెబ్బతిని రైతన్నలు ఆర్థికంగా నష్టపోతున్న ఘట నలు తరుచూ చూస్తునే ఉన్నాం. నీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోయినా, అకాల వర్షాలతో నీట మునిగినా, వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్నా, వన్యప్రా ణుల దాడులతో పంటలు ధ్వంసమైనా, భారీఎత్తున తెగుళ్ల సోకినా బీమా పథకం రక్షణ కవచంలా పనిచేస్తుంది. పంట నష్టపోయిన ఇలాంటి సందర్భాల్లో అన్నదాతలకు బీమా ఎంతో ఊరట కలిగిస్తుంది. తక్కువ ప్రీమియం చెల్లించడం ద్వారా రైతులకు భరోసా కల్పించినట్లు అవుతుంది. ఎంతో ప్రాముఖ్యం గల బీమా ప థకాన్ని నిర్లక్ష్యం చేకుండా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

● ఎనిమిదేళ్లుగా నిర్లక్ష్యమే....

పంట బీమా పథకం రాష్ట్రంలో 2018 నుంచి అమలుకు నోచుకోవడంలేదు. దీంతో పంటలు నష్టపోయిన రైతన్నలకు ఎలాంటి బీమా పరిహారం అందడంలేదు. గతంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల్లో కొంతమందికి మాత్రమే పదిరూపాయలు చెల్లించి చేతులు దులుపుకున్నారు. చాలా మందికి నష్టపరిహారం అందక ఆర్థిక కష్టాలు పడిన దాఖలాలు ఉన్నాయి. అలాకాకుండా బీమా పథకాలను అమలు చేస్తే ప్రీమియం చెల్లించిన అన్నదాతలకు నష్టపరిహారం అందించే అవకాశం ఉంటుందని బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

బీమా పథకాన్ని అమలు చేయాలి

- మెంగాజీ- రైతు



రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. అనుకోని సంఘటనలతో పంట నష్టపోయిన రైతులకు బీమా పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. గతంలో అధిక వర్షాలతో పంటలు నీట మునిగాయి. ఎలాంటి పరిహారం అందలేదు. పథకం ఉంటే కొంతలో కొంత ఆర్థిక నష్టం నుంచి బయటపడతాము.

ఇంకా ఆదేశాలు రాలేదు

- మిలింద్, ఏడీఏ, ఆసిఫాబాద్



పంటల బీమా అమలు కోసం ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి ఆదేశాలు రాలేదు. బీమా అమలైతే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పంట నష్టపోయిన రైతుకు బీమా వర్తింపచేస్తే ఆర్థికంగా రైతులకు ఊరట కలుగుతుంది. ప్రభుత్వ ఆదేశాలు రాగానే బీమా అమలుకు సంబంధించి కార్యాచరణ చేపడతాము.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాంకిడి, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుం దని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వాంకిడి మండల 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం..

జైనూర్: మండలంలోని మార్లావాయిలో ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన సీఆర్పీ ఉద్యోగి కనక కాసీరాం కుటుంబసభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ సోమవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముకీద్, నాయకులు తదితరులు ఉన్నారు.

సిర్పూర్(టి): మండలకేంద్రంలోని సహకార సంఘంలో రైతులకు డిజిటల్ లావాదేవీలపై నాబార్డు అధికారి అంజయ్య అవగాహన కల్పించారు. డీసీసీబీ మేనేజర్ తబసుం ఫాతిమా, సీఈవో రాకేష్ ఉన్నారు.

లింగాపూర్: మండల కేంద్రంలో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం సోమవారం విద్యుత్ శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బలిరామ్ ఈశ్వర్‌నాయక్, గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్‌నాయక్ పాల్గొనారు.

కాగజ్‌నగర్: వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజత్సవ సభ విజయవంతమైనట్టు బీఆర్ఎస్ సిర్పూరు నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రజోత్సవ సభకు సిర్పూరు నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చినట్టు పేర్కొన్నారు. వీరందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- అదనపు కల్టెర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అదనపు కల్టెర్ దీపక్ తివారి అన్నారు. కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలసి అర్జీదారుల నుంచి సోమవారం దరఖాస్తులు స్వీకరించారు.



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్ పట్టణంలోని రవిచంద్ర కాలనీకి చెందిన పర్చకి శారద తాను ఎంబీఏ చదివి వాహన ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్దన ఉంటున్నానని, జిల్లా కేంద్రంలోని ఏదైనా కార్యాలయంలో ఉపాధి అవకాశం కల్పించాలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లికి చెందిన కోటేష్ తాను తెలంగాణ మైనార్టీ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగానికి ఒప్పంద పద్ధతిన దరఖాస్తు చేసుకున్నానని మెరిట్‌లో ఉన్నా ఉద్యోగం రాలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం సాండ్‌గాం గ్రామానికి చెందిన పులి బాపు, రెబ్బెన మండలానికి చెందిన సుమన్‌బాయి వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, కౌటాల మండలం సాండ్‌గాం గ్రామానికి చెందిన మీరాబాయి వింతంతు పింఛన్ ఇప్పించాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటకు చెందిన లచ్చు తనకు గ్రామ శివారులో ఉన్న పట్టా భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన అశోక్ తమ తండ్రి పేరిట గల భూమిని కౌటాల మినీ స్టేడియం కోసం తీసుకున్నారని ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల జాబితా పరిశీలన

సిర్పూర్(టి), ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో మొదటి విడతలో మంజూరు చేసిన 250 ఇందిరమ్మ గృహాలకు ఇటీవల గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఎంపిక చేసిన లబ్ధిదారుల ఇళ్లను క్షేత్రస్థాయిలో ప్రత్యేకాధికారులు సోమవారం పరిశీలించారు. ఇళ్ల మంజూరు అయిన లబ్ధిదారుల స్థితిగతులు, పత్రాలు, తదితరాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ నివేదికలను జిల్లా అధికారులకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, పశువైద్యాధికారి వసంత, ఏఓ గిరీష్ తదితరులు ఉన్నారు.



సిర్పూర్(టి) మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు..

ఆసిఫాబాద్‌రూరల్ (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రాజీవ్ యువ వికాసంకు వచ్చిన దరఖాస్తుల లబ్ధిదారుల ఎంపిక పత్రాలను పరిశీలించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గోవింద్‌పూర్, అడదస్నాపూర్, వావుదాం, వెంకటాపూర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలించి జాబితా తయారుచేశామన్నారు.

ఆర్‌పీఎఫ్ సీఐగా రమణకుమార్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ సిఐగా కె.రమణ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన సీఐ సురేష్ బాబు సికింద్రాబాద్ హెడ్ క్వార్టర్‌కు బదిలీ చేశారు. వరంగల్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రమణ కుమార్‌ను సీఐగా పదోన్నతి కల్పిస్తూ కాగజ్‌నగర్‌కు బదిలీ చేశారు.

యూనిఫాంలు అందజేయాలి

కెరమెరి, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పాఠశాలలు పునఃప్రారంభంలోగా యూనిఫాంలు అందజేయాలని ఎంఈవో ప్రకాష్ అన్నారు. సోమవారం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడ కొలతలతో యూనిఫాంలు కుట్టాలని తెలిపారు. ఆయన వెంట ఏపీఎం జగదీష్, సీసీ జీవన్ తదితరులు ఉన్నారు.

కోర్తెగూడలో ఎమ్మెల్సీ పర్యటన



కోర్తెగూడలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

బెజ్జూరు, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం కోర్తెగూడలో ఎమ్మెల్సీ దండె విఠల్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయానికి రహదారి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్సీకి వివరించారు. గ్రామంలో కావాల్సిన మౌలిక వసతులు సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గణపతి, హర్షద్ హుస్సేన్, శ్రీవర్ధన్, విశ్వేశ్వర్, జగ్గగౌడ్, పెంటన్న, శంకర్, తులసీరాం, రాజారాం, సురేష్‌గౌడ్, శ్రీనివాస్, రమేష్, షణ్ముఖ, మహేష్, శ్రీను, మల్లేష్, జిమ్మయ్య, బాపు తదితరులు ఉన్నారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకానికి కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ఎంపిక

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ స్టేషన్ స్కీం జాబితాలో కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ఎంపికైనట్టు చీఫ్ కమర్షియ్ ఇన్‌స్పెక్టర్ కైలాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీం ద్వారా రూ.36 కోట్ల మేర నిధులు విడుదల కానున్నట్టు అభివృద్ధి పనులు కూడా వడివడిగా ప్రారంభించే అవకాశాలున్నట్టు వివరించారు. స్టేషన్ సుందరీకరణ, ప్లాట్‌ఫాం అభివృద్ధి, మోటారు స్టాండ్ నిర్వహణతో పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు వివరించారు. పనులు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలున్నట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాల కోసం వైఫై, ఫుడ్ కోర్టులు, కిడ్స్ ప్లే ఏరియా, ఎస్కలేటర్లు, లిఫ్టులు, శుభ్రత గదులు, భవనాల రూపకల్పన, స్థానిక సంస్కృతి ఉండేట్టు డిజైన్లు, పర్యావరణ స్నేహపూర్వకత కోసం సౌరశక్తి వినియోగం, వర్షపునీటి సంరక్షణ, ఎల్ఈడీ లైటింగ్ వంటి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు.

పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. గత సంవత్సరం నవంబరులో గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ బషీరుద్దీన్ సతీమణి గోరి బేగంకు భద్రత ఎక్స్‌గ్రేషియా కింద ఎనిమిది లక్షల రూపాయల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్స్‌ను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు. పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు వారి కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, ఆర్ఐ పెద్దన్న, అంజన్న, నాగుల్ మీరా, ఏవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వర్మ పాల్గొన్నారు.



హెడ్ కానిస్టేబుల్ బషీరుద్దీన్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావును సన్మానిస్తున్న కాలనీ వాసులు

వాంకిడి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాంకిడి మండలంలోని ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యేకంగా నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు తీసుకుంటామని నాయకులు నారాయణ, ప్రశాంత్, గణేష్, అనిల్, నాగభూషణ్, సంతోష్, హమీద్, కార్యదర్శి శివ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు రైతులు వినతి పత్రాలను సబ్ కలెక్టర్ కార్యాలయ ఎఓ నాగరాజుగౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో నాగరాజు

తాగునీటి సమస్య పరిష్కారం



బోరువెల్ వేయిస్తున్న పోలీసులు

పెంచికలపేట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలం కోయచిచ్చాల గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించారు. కోయచ్చాల గ్రామంలో ప్రజలు తాగునీటి లేక ఇబ్బందులు పడుతున్నట్లు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారని ఎస్సై కొమురయ్య తెలిపారు. ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అడిషల్ ఎస్పీ ప్రభాకర్ పర్యవేక్షణలో మీకోసం కార్యక్రమంలో భాగంగా రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కొమురయ్య, సందీప్ అధ్వర్యంలో బోరు వేయించారు. సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్థులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.